# నవభూమి

## జిల్లా అనుబంధం

25 డిసెంబర్,2024 బుధవారం | పేజీలు:7

www.epaper.navabhoomi.in




### అమిత్ షా క్షమాపణలు చెప్పి

# రాజీనామా చేయాలి

- బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బి.పరంజ్యోతి
- బాపట్ల జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత





**బాపట్ల – నవభుమి :** భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్‌ను పార్లమెంటులో అవమానించిన కేంద్రమంత్రి అమిత్ షాపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బహుజన సమాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు బి.పరంజ్యోతి మంగళవారం ఉదయం బాపట్ల జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పరంజ్యోతి మాట్లాడుతూ ఓటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న సీఎం చంద్రబాబు అమిత్ షా వ్యాఖ్యలను సమర్థిస్తారా లేక బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షాన నిలచి బి.ఆర్ అంబేద్కర్‌కు జరిగిన అవమానంపై ప్రశ్నిస్తారా,మీరు ఎవరు పక్షాన నిలుస్తారో తేల్చుకోండి అంటూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ప్రశ్నించారు. నిన్నటి వరకు మోడీ, అమిత్ షాలకు సేవ చేసిన మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి విజయవాడలో ఎత్తైన అంబేద్కర్ విగ్రహం నిర్మించింది బడుగు బలహీన వర్గాల కోసమే అయితే,అమీషాను జగన్మోహన్ రెడ్డి ఎందుకు ప్రశ్నించడం లేదనీ నిలదీశారు. భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి పార్లమెంట్‌లో ప్రవేశించిన అమిత్ షా రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్‌ను పార్లమెంట్‌లో అవమానించినందుకు పార్లమెంట్ వేదికగా భారతజాతికి క్షమాపణ చెప్పి తన పార్లమెంటు సభ్యత్వానికి రాజీనామా చేయాలని బహుజన సమాజ్‌పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డొక్కా జగన్ మోహనరావు,జిల్లా అధ్యక్షులు కాగిత కోటిశ్వరావు,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మేకల ప్రసాద్,విసికె పార్టీ జిల్లా అధ్యక్షులు రేగులగడ్డ చంద్రశేఖర్,చిర్ర భగత్ సింగ్ ఇంచార్జ్,చిట్టి మాల సంగీతరావు,జిల్లా ఇంచార్జ్,పొంగులూరు వెంకయ్య జిల్లా ఇన్చార్జి,చీరాల నియోజకవర్గ ఇన్చార్జ్ కాటి మార్క్,గొర్రెపాటి రవికుమార్,రేపల్లె నియోజకవర్గం ఇంచార్జ్ డొక్కా శీను బాబు,బాపట్ల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ గుదే రాజారావు,బీసీ నాయకులు యు.మురళి,శ్రీనివాస్,టి.వెంకయ్య,డి.శ్రీనివాస్, పాస్టర్ డి.డానియల్,గడ్డం ఏలియా సీనియర్ నాయకులు మెండల ర%ఖు%ష్నీ,యువ పారిశ్రామికవేత్త ఆర్మీ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

### ఐదేళ్లుగా శివారు కాలనీలను

# నిర్లక్ష్యం చేశారు





### ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థపై అధికారులు

# అవగాహన కలిగి ఉండాలి



జిల్లా కలెక్టర్ వెంకట మురళి

**బాపట్ల – నవభూమి :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థపై జిల్లా అధికారులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. ప్రజా సమస్యలపై వచ్చిన ఫిర్యాదుల పరిష్కారముపై అవగాహనకు సంబంధించి మంగళవారం కలెక్టరేట్లోని వి.సి హాలులో జిల్లా అధికారులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో వచ్చిన ఆర్జీలు,ప్రత్యేకంగా నిర్వహించే జిల్లా గిరిజన సంక్షేమ శాఖ,విభిన్న ప్రతిభావంతుల సమస్యల పై వచ్చే అర్జీలు ,ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చే అర్జీలను పి.జి.ఆర్.ఎస్ పోర్టల్‌లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 29 శాఖలకు సంబంధించి అధికారులకు ఫిర్యాదుల పరిష్కారంకు లాగిన్స్ ఇవ్వడం జరిగిందన్నారు. ఫిర్యాదులు మండల స్థాయి,గ్రామస్థాయి,జిల్లా స్థాయి ఉంటాయని తెలిపారు. జిల్లా అధికారులు ప్రజా ఫిర్యాదులను పరిష్కరించడంలో అలసత్వం వహిస్తున్నారన్నారు. ఫిర్యాదులను సరైన కారణములు చూపకుండా తిరస్కరిస్తున్నారన్నారు. ఆ ఫిర్యాదులు మరల పునరావృతం అవుతున్నాయని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ–ఆడిటింగ్, పెండిరగ్, ఫోన్ కాల్స్,ప్రజల సంతృప్తి,అసంతృప్తిపై తీసుకోవలసిన చర్యల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు తెలియజేశారు. జిల్లా అధికారులు లాగిన్ ఏ విధంగా ఓపెన్ చేయాలి,ఫిర్యాదులను ఏవిధంగా ఆడిటింగ్ చేయాలో తెలిపారు. పరిష్కరించిన ఫిర్యాదులపై పరిష్కార మార్గం, ఫిర్యాదుదారుని యొక్క స్పందనను తెలుసుకోవడం పై జిల్లా అధికారులకు అవగాహన కల్పించడం జరిగింది. ప్రజా ఫిర్యాదులను పరిష్కరించుటకు ఆయా శాఖల అధికారులు సిబ్బందిని ఏర్పాటు చేసుకుని వివరాలు తెలపాలన్నారు. సిబ్బందికి,జిల్లా అధికారులకు గురువారం ముఖ్య ప్రణాళిక అధికారి ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా ప్రజా ఫిర్యాదులను పారదర్శకతో,సమర్థత,బాధ్యతతో నిర్ణీత కాలంలోగా పరిష్కరించుటకు మార్గం ఏర్పడుతుందన్నారు. ఫిర్యాదులను పరిష్కరించిన తర్వాత ఆ ఫిర్యాదుదారునికి ఫోన్ చేయాలన్నారు. సమస్య పరిష్కారం అయినందుకు వారు సంతృప్తి పొందారా లేదా అని తెలుసుకోవాలన్నారు. ఈ విధంగా చేయడం వలన ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం ఏర్పడుతుందన్నారు. అధికారుల పట్ల గౌరవం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అర్జీ దారునితో ఫిర్యాదు పరిష్కార స్వభావమును,అభిప్రాయమును ఫోన్ ద్వారా వారితో మాట్లాడటం ప్రత్యక్షంగా చేసి అధికారులకు అవగాహన కల్పించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార దిశలో జిల్లా మొదటి స్థానంలో ఉండేందుకుగాను జిల్లా అధికారులందరూ చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. బాపట్ల జిల్లాలో 33 శాఖలకు సంబంధించి ఉన్నటువంటి ప్రధాన పనితీరు సూచికలను సరి చేసుకోవాలని ఆయన అన్నారు. రాబోయే జిల్లా కలెక్టర్ల సమావేశంలో పనితీరులో బాపట్ల జిల్లా మొదటి స్థానంలో ఉండే విధంగా సమస్యలపై సమీక్ష చేసుకొని ముందుకు పోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. రెవిన్యూ సదస్సులో వచ్చిన ఫిర్యాదులు,పరిష్కార స్వభావంపై ఆరా తీశారు. మండలాల వారీగా పెండిరగ్లో ఉన్న ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు. రీ సర్వే,రెవిన్యూ అంశాలపై వచ్చిన పిర్యాదులను పిజిఆర్ఎస్‌లో నమోదు చేయాలన్నారు. వాటిని నిర్ణీత గడువులోపు పరిష్కరించాలన్నారు. నీటి పన్ను వసూళ్లపై చర్యలు తీసుకోవాలని రెవిన్యూ డివిజన్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా అధికారులు,రెవెన్యూ డివిజనల్ అధికారులు,బాపట్ల మున్సిపల్ కమిషనర్,తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## నాగుల దేవుని పాడు ఆర్.సి.యం దేవాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు: చర్చ్ పునీత జోసప్ప







**దెందులూరు డిసెంబర్ 24 నవభూమి** ఈ లోకంలో యేసు క్రీస్తు ను ఆరాధించిన వారు క్రైస్తవ్యం తీసుకున్న వారు తప్పనిసరిగా సేవ దయా గుణం కలిగి మంచి మార్గంలో తన యొక్క జీవనాన్ని కొనసాగించాలని నాగులదేవుని పాడు ఆర్.సి.యం చర్చి విచారణ గురువు మరియు పునీత జోసఫ్ ఆర్సీఎం దేవాలయ చర్చి ఫాదర్ రెవరెండ్ ఇంటి గ్జేవియర్ అన్నారు. బుధవారం దెందులూరు మండలం గాలాయగూడెం పరిధిలోని అక్కిరెడ్డిగూడెం గ్రామంలోని పునీత జోసెఫ్ పా ఆర్.సి.యం దేవాలయం పరిధిలో నాగుల్ దేవునిపాడు విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ గ్జేవియర్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా కనులు పండుగ జరిగాయి. పెద్ద ఎత్తున క్రైస్తవులు పాల్గొనగా రోగుల కొరకు విద్యార్థుల కొరకు గ్రామస్తుల కొరకు సంఘం కొరకు ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు అనంతరం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు

## సోమవారపుపాడు వద్ద ఆర్టీవో అధికారులు తనిఖీలు

### వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి తీరాల్సిందే



**దెందులూరు డిసెంబర్ 24 నవభూమి** వాహనదారులు మద్యం తాగి ఇష్టం వచ్చినట్టు వాహనాలను నడిగితే రోడ్డు రవాణా శాఖ అధికారులు చూస్తూ ఊరుకోరని ఎవరైనా సరే ట్రాఫిక్ ప్రభుత్వ నిబంధనలను అనుసరించి వాహనాలను జాగ్రత్తగా నడపాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్ దుర్గా విఠల్ అన్నారు. బుధవారం దెందులూరు మండల పరిధిలోని సోమవరపుపాడు గోపన్న పాలెం పరిధిలో ప్రధాన రహదారిపై మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్ దుర్గా విటల్ వాహనాల తనిఖీలు నిర్వహించారు. నిబంధనలు పాటించని వారికి పలువురికి అపరాధరుసు వేశారు. ఈ సందర్భంగా విటల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మోటార్ సైకిల్ నడిపేవారు తనకు హెల్మెట్ ధరించాలని రికార్డులను తమ వద్ద ఉంచుకోవాలని త్రిబుల్ రైడింగ్ చేయకూడదని అన్నారు

### ఐదేళ్లుగా శివారు కాలనీలను

# నిర్లక్ష్యం చేశారు

- 30ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఇళ్ల పట్టాలు త్వరలోనే ఇస్తామన్న ఎమ్మెల్యే
- 22వ డివిజన్ మరువకొమ్మ కాలనీలో మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే
- వైసీపీ పాలన తీరుపై ఎమ్మెల్యే దగ్గుపాటి ఆగ్రహం





**అనంతపురం డిసెంబర్ 24 నవభూమి** గత ఐదేళ్ల వైసీపీ పాలనలో నగరంలోని శివారు కాలనీలన్నీ తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయని... అందుకే అక్కడ సమస్యలు తాండవిస్తున్నాయని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ఆయన 22వ డివిజన్ మరువకొమ్మ కాలనీలో పర్యటించారు. ఉదయమే స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్తూ సమస్యలు తెలుసుకున్నారు. కాలనీలో ప్రధానంగా డ్రైనేజీ, తాగునీరు, ఇళ్లపట్టాల సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. డ్రైనేజీలు ఇంత అధ్వానంగా ఉండటానికి కారణమేంటని మున్సిపల్ అధికారులను ప్రశ్నించారు. వెంటనే వాటిని శుభ్రం చేయించాలని ఆదేశించారు. అలాగే కాలనీలో ఒక ఎకరం స్థలంలో పార్కు, స్కూల్ ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరారు. మరోవైపు కాలనీలో 30 ఏళ్లుగా ఇళ్ల పట్టాల సమస్య ఉందని చెప్పడంతో... వెంటనే దీనిని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి.. త్వరలోనే పట్టాలు వచ్చేలా చూస్తానన్నారు. నగరంలో సమస్యలన్నీ ప్రాధాన్యత వారీగా పరిష్కరిస్తున్నామని చెప్పారు. కాలనీలో పార్కు ఏర్పాటు చేయడంతో పాటు మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి పాఠశాల మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో నగరంలో సమస్యల పరిష్కారంతో పాటు అభివృద్ధి దిశగా నడిపిస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ టిడిపి నాయకులు జైబున్నీ, మంజుల, ఈశ్వరయ్య, అల్లబకాష్, పుల్లన్న, దస్తగిరి, ఆనంద్, సూరి, మోహన్, నాగరాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, మాజీ కార్పొరేటర్లు గుర్రం నాగభూషణం, పావురాల శేఖర్, రజక ఫెడరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంఘ తేజస్విని, టిడిపి నాయకులు శ్రీధర్ రాయల్, టైలర్ సీనా, ఈడిగ నాగభూషణం ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### అర్బన్ నియోజకవర్గంలో సభ్యత్వాలు

# నమోదుకు భారీగా విరాళాలు

- తాజాగా నలుగురు నాయకులు 50 వేలు చొప్పున విరాళాలు
- అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి కు విరాళాలు అందించిన నాయకులు

**అనంతపురం డిసెంబర్ 24 నవభూమి** అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో సభ్యత్వాల నమోదును చాలా మంది నాయకులు బాధ్యతగా తీసుకుని.. ముందుకు నడుస్తున్నారు. పార్టీకి సానుభూతిపరులుగా ఉండి.. సభ్యత్వాల నమోదు చేయించుకోలేని వారికి సాయం అందించేందుకు పెద్ద నాయకులు ముందుకొస్తున్నారు. ఇందులో భాగంగా భారీగా విరాళాలు అందిస్తున్నారు. తాజాగా అర్బన్ పరిధిలోని నాయకులు ఒక్కొక్కరు 50వేలు చొప్పున అందజేశారు. తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి, 27వ డివిజన్ ఇంచార్జ్ సుధాకర్ యాదవ్ 50వేలు, 45వ డివిజన్ టిడిపి నాయకుడు పొత్తూరు దినేష్ చౌదరి, పొత్తురు వెంకటరమణ 50వేలు, మరో టిడిపి నాయకుడు సింగం రవి 50వేలు, 13వ డివిజన్ టీడీపీ నాయకుడు బండి కాశీ విశ్వనాథ్ 50వేలు రూపాయలు సభ్యత్వాల నమోదుకు అందించారు. ఈ నలుగురు నాయకులు అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటికి విరాళాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి నాయకుల్ని అభినందించారు. విరాళాలు ఇవ్వడంతో పాటు ఇంకా సభ్యత్వాలు నమోదు చేయించుకోని వారి వద్దకు వెళ్లి.. అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటికే మనం అనుకున్న లక్ష్యానికి చేరువ అవుతున్నాము.. ప్రతి ఒక్కరూ మరింత కష్టపడాల్సిన అవసరం ఉందన్నారు. సభ్యత్వ నమోదులో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా.. తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు రాయల్ మురళి, బుగ్గయ్యచౌదరి, పద్మశాలి ఫెడరేషన్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహ, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ, టిఎన్ఎస్ఎఫ్ చందన్ కుమార్, మల్లికార్జున, రాము, కృష్ణ, భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటప్ప, గైబు, రాజేష్, అస్లాం, కళ్యాణ్, మోహన్, సంతోష్, రఘు, అనీల్, యశ్వంత్, మాజీ కార్పొరేటర్లు గుర్రం నాగభూషణం, పావురాల శేఖర్, టిఎన్ఎస్ఎఫ్ నాయకుడు అమర్ యాదవ్ పాల్గొన్నారు.



## వేగివాడ చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలు

### క్రీస్తు సువార్త సహవాస మందిరం వేగివాడ. చల్ల చింతలపూడి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు పాస్టర్ సుధాకర్ బాబు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు









**దెందులూరు డిసెంబర్ 24 నవభూమి** క్రిస్మస్ అంటే అందరికీ మేలు చేయడం క్రిస్మస్ అంటే మంచికి మారుపేరు క్రిస్మస్ అంటే ఎన్ని కష్ట నష్టాలు వచ్చినా ఇబ్బందులు వచ్చిన నీతి న్యాయం వైపు మాత్రమే ఉండడమే క్రిస్మస్ యొక్క ముఖ్య ఉద్దేశమని ప్రముఖ దైవజనులు పాస్టర్ సరిపల్లి సుధాకర్ బాబు అన్నారు. బుధవారం రాత్రి దెందులూరు మండలం వేగివాడ గ్రామంలో ను. చల్ల చింతలపూడి



గ్రామంలోను క్రీస్తు సువార్త సహవాస మందిరం ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ప్రముఖ దైవజనులు. పాస్టర్ సరిపల్లి సుధాకర్ బాబు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కనుల పండుగ నిర్వహించారు. యువ పాస్టర్లు వేగివాడ. కన్నాపురం. సీతంపేట తదితర గ్రామాల్లో దేవుని సువార్త ప్రకటిస్తున్న యువ దైవజనులు సరిపల్లి సునీల్. సుజరాజ్ పాల్ అందరి ఆరోగ్యం కోసం గ్రామస్తుల కొరకు సంఘం కొరకు ప్రజలందరి అభివృద్ధి సంక్షేమం కొరకు ప్రత్యేక ప్రార్ధన నిర్వహించారు. అనంతరం సెమీ క్రిస్మస్ వేడుకలు చిన్నారుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో చిన్నారులు క్రైస్తవుని గేయాలను పాడారు. క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చిన్నారులు క్రిస్మస్ సందర్భంగా రకరకాల విన్యాసాలతో ప్రదర్శనలు చేశారు

### గిరిజన విద్యార్థినిపట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన డీఎడ్‌కళాశాల పిడిపై

# చట్టపరంగా శిక్ష పడాల్సిందే



**రంపచోడవరం నవభూమి న్యూస్:** అల్లూరి జిల్లా, ఐటీడీఏ వారి ఆధ్వర్యంలో నడుస్తున్న రంపచోడవరం ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణ కళాశాల (డీఎడ్ కళాశాల) లో పనిచేస్తున్న కె పోతురాజు (పి.డి) అను వ్యక్తి కళాశాల విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన తీరును విద్యార్థులు మీడియాకు తెలియపరచడంతో విషయం తెలుసుకున్న రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి కళాశాల వద్దకు వెళ్లి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులందరూ కూడా కళాశాల పిడి పోతురాజు విద్యార్థినిలకు ఇబ్బంది పెట్టిన తీరును, ఎక్కడబడితే అక్కడ ముట్టుకోవడం, అసభ్యకరంగా ప్రవర్తించిన తీరును మరియు విద్యార్థినులతో కులాలను, మతాల అంశాలను మాట్లాడుతూ ఉండేవాడని ఎమ్మెల్యే శిరీష దేవికి వారి గోడును వెళ్ళబుచ్చుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ విద్యార్థుల పట్ల సభ్యకరంగా ప్రవర్తించటం హేయమైన చర్య అని, ఆ రకంగా ప్రవర్తించిన వారిపై చట్ట పరంగా శిక్ష పడాల్సిందేనని మీడియా ముఖంగా మాట్లాడడం జరిగింది..మరీ ముఖ్యంగా ఆ వ్యక్తి తను చేసిన తప్పును కప్పిపుచ్చుకోవడానికి గిరిజన సంఘం నాయకుల మద్దతు కోరడం తప్పు అని, గిరిజన సంఘం పెద్దలందరూ కూడా వాస్తవాలు తెలుసుకొని ఇటువంటి ఘటన జరగకుండా అందరం చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్ , రంపచోడవరం నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కుర్లా రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పెరుగుగూడెంలో యలమర్తి వారి

# సంప్రదాయ ఉయ్యాల కార్యక్రమం

**దెందులూరు డిసెంబర్ 24 నవభూమి** కుటుంబ వ్యవస్థ వివాహ వ్యవస్థ ఎంతో ప్రాముఖ్యత కలిగినవని రోజు రోజుకి కుటుంబ వ్యవస్థ బలహీన పడుతున్న నేపథ్యంలో బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఉమ్మడి కుటుంబం బలోపేతం బంధాలు బంధుత్వాలు స్నేహాలకు విలువ పెరగాలని దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు). తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మోతుకూరి నాని బాబు. తెలుగుదేశం పార్టీ టిడిపి డాక్టర్స్ విభాగం జిల్లా అధ్యక్షుడు. జోగన్నపాలెం సహకార సంఘం బ్యాంకు మాజీ అధ్యక్షులు డాక్టర్ పసుమర్తి మధుబాబు. పెరుగు గూడెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పావులూరి దశరధరామయ్య. మండల పార్టీ కార్యదర్శి నాగన్న బోయిన సత్యనారాయణ. చల్ల చింతలపూడి గ్రామ మాజీ సర్పంచ్ ఉమ్మడి మోహనరావు తో పాటు పలువురు టిడిపి ప్రముఖులు సంప్రదాయ ఉయ్యాల కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలోని పెరుగుగూడెం గ్రామానికి చెందిన రైతు సంఘం జిల్లా నాయకులు. పెరుగు గూడెం గ్రామ మాజీ సర్పంచ్ యలమర్తి శ్రీనివాసరావు . హేమలత దంపతుల మనవవాడు ఉయ్యాల కార్యక్రమంలో



పలువురు ప్రముఖులు పాల్గొని కుటుంబ వ్యవస్థ బలోపేతం సంప్రదాయ విలువలపై వారు పాల్గొన్నారు దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి మిల్లుబాబు. ఆంధ్రప్రదేశ్ యాదవ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్ దెందులూరు గ్రామానికి చెందిన మైనార్టీ సెల్ జిల్లా నాయకులు షేక్ . జహీర్ అహ్మద్ మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు. కార్యకర్తలు పెద్ద ఎత్తున ఉయ్యాల కార్యక్రమం లో పాల్గొన్నారు

# ఆస్తులున్నా.. అమ్ముకోలేరు!

**మర్రిపూడి-నవభూమి :** దేవదాయశాఖ అధికారుల నిర్లక్ష్యం మర్రిపూడి ప్రజలకు శాపంగా మారింది. గ్రామంలోని మొత్తం భూమిని దేవదాయ శాఖకు చెందినదిగా నమోదు చేయించడంతో ఆస్తి ఉన్నా వారు అమ్ముకోలేని దుస్థితి నెలకొంది. పదేళ్లుగా ఇదే పరిస్థితి నెలకొంది. అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. దీంతో ఎంత అవసరం, కష్టం వచ్చినా... ఇల్లు, స్థలం ఉన్న వారు వాటిని అమ్ముకోలేకపోతున్నారు. అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకోలేక కొందరు ప్రాణాలు కోల్పోయారు. పిల్లల విద్య, వివాహాలకు సైతం ఉన్న ఆస్తిని అమ్ముకోలేక అనేక మంది అవస్థపడుతున్నారు. ఏం జరిగిందంటే..2014వ సంవత్సరంలో రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం మీభూమి పేరుతో గ్రామ సభలు నిర్వహించింది. ఆసమయంలో దేవదాయశాఖ అధికారులు చేసిన తప్పిదం గ్రామస్థులను ఇబ్బందుల్లోకి నెట్టింది. మర్రిపూడి గ్రామం 545 సర్వేనంబర్‌లో 43.70 ఎకరాల్లో విస్తరించి ఉంది. గ్రామంలో రాజుల కాలంలో నిర్మించిన వేణుగోపాలస్వామి, రామలింగేశ్వరస్వామి దేవాలయాలు కేవలం 40 సెంట్ల స్థలంలో ఒకే ప్రాంగణంలో నిర్మితమై ఉన్నాయి. అయితే దేవదాయశాఖ అధికారులు అప్పట్లో ఆ దేవాలయాలు విస్తరించిన ఉన్న స్థలాన్ని సబ్ డివిజన్ చేయించుకోకుండా మీభూమి గ్రామసభలో 545 సర్వే నంబర్ మొత్తాన్ని తమ శాఖకు చెందినట్లుగా నమోదు చేయించుకున్నారు. దీంతో రిజిస్ట్రేషన్‌లు ఆగిపోయాయి. దశాబ్దకాలంగా గ్రామంలోని స్థలాలు, గృహాల క్రయవిక్రయాలు నిలిచిపోయాయి. స్థానిక బీసీ కాలనీకి చెందిన ఓమహిళ తీవ్రఅనారోగ్యానికి గురై ఇల్లు అమ్ముకోవాలని ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోవడంతో చికిత్స చేయించుకోలేక ప్రాణాలు కోల్పోయింది. ఇది మచ్చుకు ఉదాహరణ మాత్రమే. ఇలాంటి వారు మరికొంత మంది ఉన్నారు. చాలా మంది సదరు సర్వేంబర్‌తో సబంధం లేకుండా ఆస్తి హద్దులు చూపిస్తూ వేరే సర్వే నంబర్‌తో రిజిస్ట్రేషన్లు చేయించుకుంటున్నారు. రెవెన్యూ సదస్సుల్లోనైనా సమస్య పరిష్కరించాలని గ్రామస్థుల వేడుకోలు సమస్యపై ఇప్పటికే అనేక సార్లు అటు రెవెన్యూ, ఇటు దేవదాయశాఖ అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం రెవెన్యూ సదస్సులు జరుగుతున్న తరుణంలో దేవదాయశాఖ అధికారులు చేసిన తప్పును సరిదిద్దాలని వేడుకొంటున్నారు. సబ్‌డివిజన్ చేసి దేవాలయాలను విడగొట్టి నిషేధిత జాబితా నుంచి గ్రామాన్ని తొలగించాలని కోరుతున్నారు. ఈసారి రెవెన్యూ సదస్సుల్లో పరిష్కారం చూపకపోతే ప్రత్యక్ష ఆందోళనకు దిగేందుకు కూడా వెనుకాడబోమని హెచ్చరిస్తున్నారు.



# ఘనంగా టిడిపి రాష్ట్ర నాయకులు రాంప్రసాద్ జన్మదిన వేడుకలు





**దెందులూరు డిసెంబర్ 24 నవభూమి** తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత రాష్ట్ర నాయకులు ప్రముఖ బిల్డర్. దెందులూరు నియోజవర్గ ముఖ్య నాయకులు రాంప్రసాద్ జన్మదిన వేడుకలు దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏలూరులో అత్యంత వైభవంగా రాంప్రసాద్ జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రముఖ శ్రీ నిర్మాత మాజీ దెందులూరు ఎంపీపీ కొడాలి ఆంజనేయ చౌదరి. వెలమాటి మోహనకృష్ణ. పలువురు ప్రముఖులు రాంప్రసాద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి రాంప్రసాద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# పోతులయ్య మృతి పట్ల అనంత సంతాపం



**అనంతపురం డిసెంబర్ 24 నవభూమి** వైసీపీ సీనియర్ నేత, మాజీ కార్పొరేటర్ సాకే పోతులయ్య మృతి పట్ల వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, వైయస్సార్ సీపీ సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి లు సంతాపం వ్యక్తం చేశారు. నగరంలోని నవోదయ కాలనీకి చెందిన మాజీ కార్పొరేటర్ పోతులయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి నవోదయ కాలనీలో ఉంచిన పోతులయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబీకులను పరామర్శించారు. అధైర్య పడొద్దని,పార్టీ పరంగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన ఒక మంచి నాయకుడిని కోల్పోయామని విచారం వ్యక్తం చేశారు.

# నివాళులర్పించిన జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ

**అనంతపురం డిసెంబర్ 24 నవభూమి** అనంతపురము కార్పోరేషన్ మాజీ కార్పొరేటర్ పోతులయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ బోయ గిరిజమ్మ వారి నివాసానికి వెళ్లి పోతులయ్య భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, అలానే వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని, ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తూ, వారికి ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ,వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓబిరెడ్డి పోతులయ్య మృతదేహానికి నివాళులు అర్పించారు.



## యువత మాదకద్రవ్యాలుకు బానిస కాకుండా నిఘా

# వ్యవస్థను అలపరచాలి




**అమలాపురం. డిసెంబర్ 24(:. భూమి నవభూమి ప్రతిని,ధి)** . డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు మాదకద్రవ్యా ల అలవాటుకు బానిసలు కాకుండా పటిష్టమైన నిఘా వ్యవస్థను అమలు పరచాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు .మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు. మాదక ద్రవ్యాలు గంజాయి వాడ కం నిరోధంపై జిల్లాస్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు .ఈ సంద ర్భంగా కలెక్టర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు, యువతను సన్మార్గంలో నడిపి, వారిలో వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగుపర్చి, ఉన్నత లక్ష్యాలను చేరుకునే దిశగా ప్రోత్సహించాలన్నారు. నేడు సమాజం ఎదుర్కొంటున్న సమస్య ల్లో యువత మాదక ద్రవ్యాలకు బానిసలుగా మా రడమన్నది ప్రధాన సమస్యగా మారిందన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వలన యువత ఏవిధంగా చెడిపో తున్నారో వివరించి, వారిని తిరిగి సన్మార్గంలో నడిపేందు కు జిల్లా పోలీసుశాఖ చర్యలు చేపట్టాలని మాదక ద్రవ్యాల వినియోగం యువత పై ఏవిధంగా చెడు ప్రభా వాన్ని చూపివారి జీవి తాలను, కుటుంబాలను ఏవిధంగా అస్తవ్యస్తం చేస్తున్నదన్న విషయాలు సులువుగా అర్ధమయ్యే విధంగా పోస్టర్లు, పాంప్లెట్లు, బ్యానర్లు సంబంధిత స్కూల్ మరియు కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేయాలన్నారు. విద్యావ్యవస్థలలో ఎన్సిసి విద్యార్థులు టీచర్లతో క్లబ్బులు ద్వారా సమాచారాన్ని సేకరిస్తూ మాదక ద్రవ్యాలు నిరోధక కమిటీ దృష్టికి వచ్చినట్లయితే వెంటనే సంబంధిత స్టేషన్ హౌస్ అధికారి కమిటీకి నివేదించి నివారణ చర్యలను బలోపే తం చేయాలన్నారు. ప్రతి నెల ఒక గంట పాటు మాదక ద్రవ్యాల నియంత్ర ణపై సమావేశం నిర్వహించి 30 నిమిషాలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ 30 నిమిషాలు నిరోధక అంశాలపై అవగా హన కల్పించాలన్నారు.చిన్న వీడియోలను ప్రదర్శించా లన్నారు అదే విధంగా మత్తు పదార్థాలు వలన యువత శరీరం, నాడీ వ్యవస్థపై దుష్ప్రభావాన్ని ఏవిధంగా చేస్తుందో పవర్ పాయింట్ ప్రజెంటేషనుతో వివరించి, యువతలో చైతన్యం తీసుకొని వచ్చేందుకు చర్య లు గై గైకొనాలని అన్నారు అనంతరం. జిల్లా ఎస్పీ బి కృష్ణారావు మాట్లా డుతూ విద్యాసంస్థ లవారీగా క్లబ్బులు కమిటీలను ఏర్పాటు చేయాలని ఎన్ఫోర్స్మెంట్ ఆపరేషన్స్ బలపరచాలని గంజాయి అమ్మే వాళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వారిని సమీప ఆసుపత్రులలో డీఎడిక్షన్ కేంద్రాల ద్వారా సక్రమంగా పరివర్తన చెందే విధంగా ప్రయత్నించాలన్నారు యువత ఒకసారి డ్రగ్స్ ను వినియోగిస్తే ఏమీ కాదన్న భ్రమలో ఉంటారని, కాని డ్రగ్స్ ఒకసారి వినియోగించిన తరువాత మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారడానికి ఎంతో సమయం పట్టద న్నారు. తోటి స్నేహితులు ప్రోద్భలం తోనో, డ్రగ్స్ తీసుకొంటే ఏవిధమైన ఆనందాన్ని అనుభూతిని పొంద వచ్చునో తెలుసు కోవాలన్న ఆసక్తి, స్నేహితులు హేళన చేస్తారనో, చుల కనగా చూస్తారన్న భావనతోను వారి ఒత్తిడికి తలొగ్గి, మాదక ద్ర వ్యాలను సేవించడం, వాటికి అలవాటువడి, చివరకు బానిసలుగా మారుతారన్న వాస్తవాన్ని యువత గుర్తించ లేకున్నారన్నారు. గంజాయి అక్రమ రవాణా మరియు సేవించే వారి పట్ల జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతూ ఇంటిలిజెన్స్ సమాచారంతో శాఖల స మన్వయంతో మాదకద్రవ్యాల నిరోధక చర్యల ద్వారా విద్యా ర్థుల ఉజ్వల భవిష్యత్తు కు మార్గం సుగమం చేయడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో షేక్ సలీం బాషా. డిఆర్డిఏ పిడి శివశంకర్ ప్రసాద్. ఏపీ డి రాంబాబు .ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రసాద్. పాల్గొ న్నారు.

# కూటమి వచ్చాక.. కదలిక

**జియ్యమ్మవలస, నవభూమి:** గత వైసీపీ సర్కారు మాటలు... చేతలకు పొంతన లేకుండాపోయింది. కార్పొరేట్‌కు దీటుగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలందిస్తున్నామని ప్రకటనకే పరిమితమైంది. నాబార్డ్ నుంచి నిధులు మంజూరైనా.. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల అదనపు గదుల నిర్మాణాలను పూర్తి చేయించలేకపోయింది. గతంలో సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు చేతులెత్తేశారు. దీంతో నిర్మాణాలకు బ్రేక్ పడింది. మొత్తంగా గత వైసీపీ సర్కారు నిర్వాకంతో గత నాలుగేళ్లుగా ఇరుకు గదుల్లోనే వైద్యం అందించాల్సి వస్తోంది. ఈ క్రమంలో వైద్య సిబ్బంది, రోగులకు ఇబ్బందులు తప్పడం లేదు. అయితే ఈ పరిస్థితి కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. పెండింగ్ బిల్లుల చెల్లింపులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ప్రస్తుతం ఆసుపత్రుల అదనపు గదుల పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ప్రభుత్వం చర్యలతో జిల్లావాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా జిల్లాలో కురుపాం, భద్రగిరి సామాజిక ఆరోగ్య కేంద్రాల పరిస్థితిని ఇప్పుడు తెలుసుకుందాం.కురుపాం సీహెచ్‌సీ కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రం 50 పడకల ఆసుపత్రిగా కొనసాగుతోంది. ఇక్కడ రోజుకు ఔట్ పేషెంట్లు 200 మంది వరకు వచ్చి వైద్య సేవలు పొందుతుంటారు. ఇన్‌పెషెంట్లు 30 నుంచి 40 మంది వరకూ ఉంటారు. అయితే ఆసుపత్రి చాలా ఇరుకుగా ఉంటుంది. బ్లడ్ స్టోరేజీ యూనిట్ కూడా ఇరుకు స్థలంలోనే కొనసాగుతోంది. రోజురోజుకూ రోగుల రద్దీ పెరిగిపోతున్న నేపథ్యంలో ఆసుపత్రి అదనపు గదుల నిర్మాణానికి 2020-21లో నాబార్డు రూ.3 కోట్లు మంజూరు చేసింది. నిర్మాణ పర్యవేక్షణ బాధ్యత ఏపీ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎంఎస్ఐడీసీ)కు అప్పగించారు. అయితే పనులు చకాచకా సాగినా.. సకాలంలో బిల్లులు అందకపోవడంతో నిర్మాణాలు అర్థాంతరంగా ఆగిపోయాయి. దీంతో కొన్నాళ్లుగా ఆసుపత్రి ఇరుకు గదుల్లోనే రోగులు వైద్య సేవలు పొందాల్సి వస్తోంది.భద్రగిరి సామాజిక ఆరోగ్య కేంద్రం 50 పడకలతో గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ఉంది. ఇక్కడకు రోజుకు ఔట్ పేషెంట్లు 150 నుంచి 200 మంది వరకు వస్తారు. ఇన్‌పెషెంట్లు 25 నుంచి 30 మంది వరకు ఉంటారు. వైద్య సేవలు బాగానే ఉన్నా ఇక్కడ ఇన్‌పెషెంట్లకు వేరేగా గదువు లేవు. వరండాల్లోనే ఉంచాల్సిన పరిస్థితి. దీంతో శీతాకాలంలో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాగా సీహెచ్‌సీ అదనపు గదుల నిర్మాణానికి 2020-21లో రూ.8.9 కోట్లు మంజూరైనప్పటికీ గత ప్రభుత్వం సక్రమంగా బిల్లులు చెల్లించలేదు. దీంతో పనులు నిలిచిపోయాయి. గతంలో ఐటీడీఏ అధికారులు, జిల్లా ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సైతం ఆసుపత్రుల అదనపు గదుల నిర్మాణాలపై అంతగా దృష్టి సారించలేదు.



# సెయింట్ ఫ్రాన్సిస్ గ్లోబల్ స్కూల్లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు









**దెందులూరు డిసెంబర్ 24 నవభూమి** దెందులూరు మండలం గోపన్నపాలెం గ్రామం పరిధిలోని వేగవరం సమీపంలో ఉన్న సెయింట్ ఫ్రాన్సిస్ గ్లోబల్ స్కూల్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా కనులు పండుగ జరిగాయి. రెవరెండ్ బ్రదర్ జోసఫ్ కుమార్ ఆధ్వర్యంలో క్రిస్మస్ సందర్భంగా గ్లోబల్ స్కూల్లో ఏసుక్రీస్తు నమూనా సెమీ క్రిస్మస్ యొక్క విశిష్టతతో వైభవంగా రకరకాల విద్యుత్ కాంతుల బలుపులతో స్టార్ లను వెలిగించి కొవ్వొత్తులతో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు

# క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ పార్టీ నాయకులు

**యర్రగొండ పాలెం. (నవభూమి )** ప్రపంచానికి పర్వదినము. క్రిస్టమస్. ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరి క్షన్ బాబు తెలిపారు క్రిస్మస్ సందర్భంగా ఎర్రగొండపాలెం నియోజకవర్గం ప్రజలందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు . క్రీస్తుని ఆరాధించే దినముగా క్రిస్మస్ జరుపుకుంటా ఉన్నారు ప్రతి ఇంట సుఖ సంతోషాలతో భగవంతుని దయ ప్రతి క్రైస్తవ సోదరులుపై ఉండాలి అని గజ్వల్లి భాస్కరావు తెలిపారు పుల్లలచెరువు క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలుతెలిపారుఎంపీటీసీ మేడికొండ. రాధాకృష్ణ క్రిస్మస్ సందర్భంగాపేదలకుసహాయం చేయడం మంచిది. అని తెపిన్నారు





# శంకర్రాయలపేట మహాత్మ జ్యోతిబాపులే బీసీ సంక్షేమ పాఠశాలలను సందర్శించిన వైద్య అధికారి మురళి









**పెద్దపంజాణి నవ భూమి న్యూస్ డిసెంబర్ 24** పెద్దపంజాణి మండలం శంకర్రాయలపేట గ్రామం నందు మంగళవారం ఉదయం మహాత్మ జ్యోతిబాపులేబీసీ సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించిన పెద్దపంజాణి మండల వైద్య అధికారి మురళి వైద్య అధికారి మురళి మాట్లాడుతూ విద్యార్థులలు అవగాహన సదస్సును నిర్వహించారు ఇందులో భాగంగా పలు రకాల అంశాలపై చర్చిస్తూ వ్యక్తిగత పరిశుభ్రత పోషకాహార లోపం అనిమియలు చర్మ వ్యాధులు (స్కెబిస్.టినియఇన్ఫెక్షన్లు ) సీజనల్ వ్యాధుల గురించి ఎలాంటి చర్యలు తీసుకోవాలి జాగ్రత్తలను తీసుకోవాలని పెద్దపంజాణి పీ.హెచ్.సి అధికారి మురళి విద్యార్థులకు తెలియ జేయడం జరిగింది వారితో పాటు సహాయక వైద్య సిబ్బంది పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం ఏ ఎన్ ఎం ఆశ వర్కర్లు విద్యార్థులు పాల్గొన్నారు.అదేవిధంగా గా శివడి గ్రామం నందు ఉన్న అంగన్వాడి కేంద్రని సందర్శించి పొట్టి బరువు తక్కువ ఉన్న పిల్లలను పరిశీలించడం జరిగింది

# కలెక్టరేట్లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు







**అమలాపురం డిసెంబర్ 24.(నవభూమి ప్రతినిధి)** అంబేద్కర్ కోనసీమ. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ మహేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు సెమీ క్రిస్మస్ కేకును కలెక్టర్ కట్ చేసి చిన్నారులకు క్రైస్తవ పెద్దలకు పంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందకరంగా ఉందన్నారు క్రిస్మస్ పండగ శాంతి సంతోషానికి త్యాగానికి ప్రేమ కరుణ ఏసుక్రీస్తు అందించిన శాంతి ప్రేమ దయ ఐకమత్యం సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలన్నారు నీవల్లే పొరుగు వారిని ప్రేమతో ఆదరించాలని ప్రేమ కరుణ శాంతి కి ప్రతిరూపం క్రిస్మస్ అన్నారు ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఏకైక పర్వదినం క్రిస్మస్ అని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు నిర్వహిస్తుందన్నారు లోక రక్షకుడైన యేసు ప్రభువు అందరికీ చల్లని దీవులు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం రెవరెండ్ నున్న ప్రభు కుమార్ ఎం ఓ శివ వై పరంజ్యోతి ఇమ్మానియేల్ పాస్టర్లు క్రిస్మస్ జన్మ విశిష్టత బోధలను గురించి తెలియజేశారు బైబిల్ గ్రంథ పఠనం చేశారు ఈ కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమ అధికారి ఎం సునీల్ కుమార్. వికాస్ జిల్లా మేనేజర్ జి రమేష్. సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులకు ప్రాధాన్యం

**భీమవరం నవభూమి** ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలని కలెక్టరు చదలవాడ నాగరాణి అధి కారులకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్ట రేట్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ సమా వేశ మందిరంలో ఫిర్యాదుదారుల నుంచి కలెక్టరు నాగరాణి, జేసీ టి.రాహుల్కుమార్రెడ్డి అర్జీలు స్వీకరించారు. మీ కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 147 అర్జీలు వచ్చాయి. పూర్తి దివ్యాంగుడినైన తనకు మూడు చక్రాల స్కూటర్ ఇప్పించాలని భీమవరం నరసయ్య అగ్రహారానికి చెందిన బైలాపాటి గొల్ల రామకృష్ణ కోరారు. ఆక్ర మణకు గురైన మందపాడు రహదారిని సర్వే చేయించి, వాటిని తొలగించాలని ఆకివీడు మండ లం మందపాడుకు చెందిన పెరుమాళ్ళ రామ కృష్ణ కోరారు. బిల్డింగ్ పనిచేస్తున్న తనకు కరెంటు షాక్తో రెండు చేతులు పోయాయని, రూ.15 వేలు పెన్షను మంజూరు చేయాలని యలమంచిలి మండలం ఆర్యపేటకు చెందిన తోటే సూర్యనారాయణ కోరారు. ఒంటరి మహిళ నైన తనకు ఎలాంటి ఆదాయం లేనందున మంజూరు చేయాలని గణపవరం మండలం కేశవరానికి చెందిన. అలుగోలు సూరమ్మ కోరారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ మరల మరల అర్జీలు పునరావృతం కాకుండా నిర్ణీత గడువులోగా చట్టపరిధిలో శాశ్వ త పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఎస్పీ నిర్వహించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, భూ%-%ఆస్తి వివాదాలు, నకి లీ పత్రాలు, అధిక వడ్డీలు, ప్రేమ పేరుతో తది తర మోసాలపై వచ్చిన 11 అర్జీలను ఎస్పీ స్వీకరించారు. వారి సమస్యలను ఆలకించారు. ఏఎస్పీ వి.భీమారావు, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వి.పుల్లారావు పాల్గొన్నారు.

# ఏడాదిన్నర లోగా రైల్వే లైన్ పనులు పూర్తి

## కేంద్ర మంత్రి సోమన్న



**మడకశిర,డిసెంబర్23, నవభూమి:** ఆగిన రైల్వే లైన్ పనులు త్వరగా పూర్తి చేయాలనీ కేంద్ర సహాయ మంత్రి వి.సోమన్న ను సోమవారం రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు,మడకశిర నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీ గుండుమల తిప్పేస్వామి ఇరువురు నాయకులు మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా మంత్రితో వారు మాట్లాడుతూ..ఆంధ్రప్రదేశ్ -కర్ణాటకలను కలిపే రాయదుర్గం తుమకూరు రైల్వే లైన్ పనులను త్వరగా పూర్తి చేయాలనీ కేంద్ర జలశక్తి రైల్వే సహాయ మంత్రిని కోరినట్లు తెలిపారు. మంత్రి స్పందిస్తూ 15 ఏళ్ళ కిందట రాయదుర్గం - తుమకూరు రైల్వే లైన్ మంజూరు కాగా ఇప్పటికి వరకు పూర్తి కాలేదన్నారు. ఈ పనులను ఏడాదిన్నరా లోపల పూర్తి చేసి రాయదుర్గం - మడకశిర మీదుగా తుమకూరుకు రైలును నడపూతామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుక



**బాపట్ల - నవభూమి** బాపట్ల జిల్లా కర్లపాలెం మండల పరిధిలోని పేరలి గ్రామా పంచాయతీ మల్లెలవారిపాలెంలో సెమీ క్రిస్మస్ వేడుకలను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ అధ్వర్యమలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ద్కెవజనులు సోమయ్య మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రేమ దయను ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని అందరూ సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమం కాండిల్ ల్కెట్ సర్విస్,బాణసంచ వెలుగులతో ప్రతేక్య ఆకర్షణగా నిలిచింది. అనతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు,సంఘస్తులు, మహిళలు,యూత్,చిన్నారులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ అంబికా, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్

**అనంతపురం డిసెంబర్ 24 నవభూమి** అనంతపురం నగరంలోని రాంనగర్ లో ఉన్న తెలుగుదేశంజిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని క్రిస్టియన్ సోదరి సోదరీమణులకు, హాజరైన వారికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాస్, జిల్లా పార్టీ నాయకులు కూచి హరి, సరిపుటి రమణ, లింగారెడ్డి, వడ్డే వెంకటేష్, కురుబ నారాయణస్వామి, మణికంఠ బాబు, టిడిపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి టి స్వప్న, వెంకటేష్ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

## విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**అద్దంకి, డిసెంబర్ 24 (నవభూమి)** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని క్రైస్తవ సోదర,సోదరీమణులకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ పండుగను ఘనంగ జరుపుకుంటారని ఏసుప్రభు జీవనం అందరికీ ఆదర్శప్రాయమని తన బోధనల ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారని పేర్కొన్నారు. నిస్సహాయులపై కరుణ,సాటివారిపై ప్రేమ,క్షమ,సహనం, దాతృత్వం,త్యాగం ఇవన్ని తన జీవితం ద్వారా మానవాళికి ఏసుప్రభు అందించిన మహోన్నత సందేశాలని తెలిపారు. క్రీస్తు జన్మదినోత్సవాన్ని క్రైస్తవ సోదరులంతా కుటుంబ సభ్యులతో సంతోషంగా వేడుకగా జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు.

# సెమీ క్రిస్మస్ వేడుకలలో గొట్టిపాటి హర్షవర్ధన్





**సంతమాగులూరు, డిసెంబర్ 24 (నవభూమి)** సంతమాగులూరు మం మిన్నెకల్లు గ్రామంలోని స్థానిక ఎస్సీ కాలనీలోని ప్రార్థన మందిరం నందు జరిగిన ఐక్య సెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తనయుడు గొట్టిపాటి హర్షవర్ధన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ మాట్లాడుతూ క్రిస్టియన్ సోదర, సోదరీమణులకు సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. జీసస్ ఆశీర్వాదం ప్రతి ఒక్కరిపై ఉండాలని, నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గార్లపై జీసస్ చల్లని దీవెనలు ఎల్లవేళలా ఉండాలని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టేందుకు జీసస్ అనుగ్రహం ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక,మండల తెదేపా నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కరసనపల్లి రెవెన్యూ సదస్సు నిర్వహించిన తాసిల్దార్ ప్రసన్నకుమార్



**పెద్దపంజాణి (నవభూమి) న్యూస్ డిసెంబర్ 24** పెద్దపంజాణి మండలం కరసనపల్లి గ్రామంలో తాసిల్దారు ప్రసన్నకుమార్ ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేయడం తాసిల్దార్ ప్రసన్నకుమార్ తెలియజేస్తూ రైతులు తమ పాసుబుక్కులను మార్పు చేర్పులను ఇతర ఇతర సమస్యలను పరిష్కరించుటకు ఈ సమస్యను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తాసిల్దార్ తో పాటు సర్వేయర్ సైరజ్ నాయక్, దేవాదాయశాఖ అధికారి వీర కుమార్, అటవీశాఖ సిబ్బంది రాధ.. గ్రామ రెవెన్యూ అధికారి కృష్ణంరాజు తెలుగుదేశం పార్టీ నాయకులు భాను ప్రతాప్ రెడ్డి. శ్రీరామలు, బాలకృష్ణ రెడ్డి, మంజునాథ్ రెడ్డి, నాగరాజా యాదవ, మని రెవెన్యూ శాఖ అధికారులు సచివాలయ సిబ్బంది గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు

# అమరావతిపై బ్లూ మీడియా రోత రాతలు మానుకోవాలి

## టిడిపి రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి మహమ్మద్ నూర్



**అమరావతి, డిసెంబర్ 24 (నవభూమి)** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పై సాక్షి మీడియా చేస్తున్న రోత రాతలు ఆరోపణలు మానుకోవాలి లేదంటే ప్రజలే బుద్ధి చెబుతారని కూటమి ప్రభుత్వం అభివృద్ధిని చూసి ఓర్వలేక జగన్మోహన్ రెడ్డి గారు తన పత్రిక ద్వారా ఈ విధంగా అక్కస్సును వెళ్ళబుచుతున్నారు మూడు రాజధానుల పేరుతో ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధిని అటకెక్కించిన జగన్ రెడ్డి వైసీపీ ప్రభుత్వ హయాములో అమరావతి పేరు కూడా పలకటానికి ఇష్టపడని జగన్మోహన్ రెడ్డి ఈరోజు డబ్బులు మొత్తం అమరావతి పై ఖర్చు పెడుతున్నారని గగ్గోలు పెడుతున్నారు 2014 లో చంద్రబాబు నాయుడు గారిని నమ్మి రైతులు 35 వేల ఎకరాలు ఒక్క పైసా తీసుకోకుండా ప్రభుత్వానికి ఇచ్చారు అయితే 2019లో అధికారంలో వచ్చిన జగన్ రెడ్డి అమరావతిని నాశనం చేసిన ఘనత జగన్ రెడ్డికే దక్కుతుంది అయితేరాష్ట్రానికి రాజధాని ఏర్పాటు చేయటం ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ ని ఏర్పాటు చేసుకోవడం అనేది కూడా ముఖ్యం అమరావతి అనేది సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్ ఏ రాష్ట్రంలోనైనా క్యాపిటల్ అనేది రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తుంది నేడు కేంద్ర ప్రభుత్వం సహకారంతో అమరావతికి వరల్డ్ బ్యాంక్ 15 వేల కోట్లు ఫైనాన్స్ ఇస్తుంది అమరావతి ఎక్కడ అయితే ఆగిపోయిందో అక్కడి నుంచే నారా చంద్రబాబునాయుడు గారు మొదలుపెట్టబోతున్నారు అమరావతి అనేది సంపదకు కీ ఉపాధికి కేంద్రబిందువుగా మారబోతుంది అయితే అమరావతిపై కొంతమంది దుష్ట శక్తులు గతంలో మాదిరిగా పన్నాగాలు పన్నుతున్నారు. అయితే వరల్డ్ బ్యాంకు కి ఫిర్యాదులు చేసి రాష్ట్ర ప్రతిష్టను దిగజారుస్తున్నారు రాష్ట్రం కోసం రాష్ట్ర ప్రజల కోసం రాష్ట్రా అభివృద్ధి కోసం చంద్రబాబు నాయుడు గారి అహర్నిశలు కృషి చేస్తున్నారు వైసీపీ నాయకుల మాత్రం రాష్ట్రాన్ని మరెక్కడుకో తీసుకు వెళుతున్నారు రాష్ట్ర నీకి శాశ్విత రాజధాని అమరావతి అని గుర్తుపెట్టు కుంటే మంచిది అమరావతిపై పిచ్చి రాతలు రాస్తే అమరావతి ఆగిపోదని జగన్ ఇకనైనా గ్రహించాలి కేంద్ర ప్రభుత్వం సహాయంతో చంద్రబాబు నాయుడు గారు తెలుగువారు గర్వపడేలా అమరావతిని మోడల్ రాజధానిగా తీర్చిదిద్దపోతున్నారు అని ఈ సందర్భంగా అని చెప్పుకొచ్చారు.

# మళ్లీ వాన సూచన

**వీరఘట్టం, (నవభూమి)** జిల్లాకు మరోసారి భారీ వర్ష సూచన ఉందని వాతావరణ శాఖ ప్రకటించడంతో అన్నదాతల్లో అలజడి రేగుతోంది. ఈ మేరకు సోమవారం రైతులు ఉరుకులు, పరుగులు మీద పొలం పనులను చేశారు. చేతికందొచ్చిన పంటను కాడుకునేందుకు ఆపసోపాలు పడుతున్నారు. ఈ నెలలో 15 రోజుల్లో వ్యవధిలో మూడు అల్పపీడనాల ప్రభావంతో జిల్లాలో వర్షాలు కురిశాయి. సాలూరు ఏజెన్సీలో అయితే ఫెంగల్ తుఫాన్, నాలుగు రోజులు కిందట అల్పపీడన ప్రభావానికి మూడు రోజులు పాటు ఎడతెగని వర్షాలు కురిశాయి. మొత్తంగా వరుసగా అల్పపీడనం ప్రభావంతో వర్షాలు కురుస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో జిల్లాలో 1.75 లక్షల ఎకరాల్లో రైతులు వరి సాగు చేపట్టారు. ఇప్పటికే 1.50 లక్షల ఎకరాలకు పైగా కోతలు పూర్తయ్యాయి. 1.40 లక్షల టన్నుల ధాన్యాన్ని కేంద్రాల్లో విక్రయించారు. మరికొందరు ప్రైవేట్ వ్యాపారులకు సైతం విక్రయించారు. అయినప్పటికీ ఇంకా వేలాది ఎకరాల్లో వరికుప్పలున్నాయి. వాటిని నూర్పిడి చేసుకోవడానికి వాతావరణం అనుకూలించడం లేదు. ప్రస్తుత అల్పపీడనం దిశ మార్చుకుని దక్షిణ కోస్తాకు వస్తోంది. మంగళ, బుధవారాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయే సమాచారంతో రైతులు అప్రమత్తమయ్యారు. సోమవారం ఆకాశం మేఘావృతమవడంతో పొలం పనులు ముగించుకోవడానికి తొందర పడుతున్నారు. పొలాల వద్ద ఆరవేసిన ధాన్యాలను బస్తాల్లో నింపారు. ఇప్పటికే పంట పొల్లా నీరు చేరడంతో వరికుప్పలు అడుగు భాగంలో ధాన్యానికి మొలకలు వచ్చాయి. మళ్లీ వర్షాలు కురిస్తే నష్టం తప్పదని రైతులు అంటున్నారు.



# క్రీస్తు జననం శాంతికి సంకేతం

## వైఎస్ఆర్సిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి

## ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన అనంత



**అనంతపురం, డిసెంబర్ 24 నవభూమి** క్రీస్తు జననం శాంతికి సంకేతమని.. తన జీవితం, మరణం ద్వారా ఈ లోకానికి సరైన మార్గాన్ని ఏసు ప్రభువు చూపారని వైఎస్ఆర్సిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి తెలిపారు. క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని క్రైస్తవ సోదరీ సోదరీమనులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మంగళవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రేమ, కరుణకు ప్రతీక ఏసు ప్రభువని కొనియాడారు. ప్రపంచ వ్యాప్తంగా క్రిస్టియన్ సంస్థలు సేవాతత్పరతతో ముందుకు సాగుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ స్వార్థాన్ని వీడితేనే సమసమాజ స్థాపన సాధ్యమవుతుందని తెలిపారు. సమాజంలో చెడునుపక్కన పెట్టి మంచిని పెంపొందించాలని సూచించారు. ఏసు క్రీస్తు బోధనలు సన్మార్గంలో నడిచేలా చేస్తాయని పేర్కొన్నారు. ప్రపంచ మానవాళికి శాంతియుతమైన, ప్రేమ పూర్వకమైన జీవన మార్గాన్ని ఉపదేశించి సమాజాన్ని సంస్కరించిన యుగకర్త ఏసు ప్రభువు అని అన్నారు. తన పేరుతో ఒక శకానికి నాంది పలికిన క్రీస్తు చరిత్ర పవిత్రం.. ఆయన జన్మదినం సర్వ మానవాళికీ పవిత్రదినం అని పేర్కొన్నారు.

# ఓటర్ల క్లెయిమ్స్‌పై బూత్ లెవెల్ అధికారులతో సమీక్ష



**బాపట్ల – నవభూమి :** రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ప్రకాశం,బాపట్ల, పల్నాడు,గుంటూరు జిల్లాల ఓటర్ల జాబితా పరిశీలకులు సూర్యకుమారి మంగళవారం బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఓటర్ల క్లెయిమ్స్‌పై బూత్ లెవెల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈకార్యక్రమంలో బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, కె.ఆర్.సి డెప్యూటీవ్ కలెక్టర్ లవన్న,జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఉమా,తహశీల్దార్ షాలీమా తదితరులు పాల్గొన్నారు.

# వార్డులలో పర్యటించిన మునిసిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి

**బాపట్ల – నవభూమి :** బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డులలో మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి పర్యటించారు.బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని 8వ వార్డు మల్లికార్జున బృందావన స్మశాన వాటిక అభివృద్ధి పనులను పరిశీలించారు.అనంతరం 3వ వార్డు హిందూ స్మశాన వాటిక దహనశాల అభివృద్ధి పనులను పరిశీలించి సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకొని కొన్ని సూచనలు చేశారు.సూర్యలంక రోడ్డులోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించి అక్కడికి వచ్చిన ప్రజలను అడిగి ఆహార నాణ్యతను గురించి కల్పించిన సౌకర్యాలను గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.క్యాంటీన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.అనంతరం జమ్ములపాలెం రోడ్‌లోని మునిసిపల్ డంపింగ్ యార్డ్‌ను పరిశీలించి బయో మైనింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు.ఆయన వెంట సానిటరీ ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాసరావు ఉన్నారు.



# వినియోగదారుల హక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

## జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్




**బాపట్ల –నవభూమి :** జిల్లాలో వినియోగదారుల హక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని పి.జి.ఆర్.ఎస్ హాల్‌లో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వినియోగదారులు తమ హక్కుల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు.వినియోగదారులు అమ్మకాలు, కొనుగోలులో ఇబ్బందులు తలెత్తినట్లయితే వినియోగదారుల ఫోరం ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు.ప్రభుత్వం వినియోగదారుల శ్రేయస్సు కోసం న్యాయస్థానాలలో వర్చువల్ విచారణ మరియు డిజిటల్ సౌలభ్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.దీనివల్ల వినియోగదారులకు వ్యయ ప్రయాసలకు గురికాకుండా సులభతరంగా ప్రయోజనాలను పొందవచ్చునని ఆయన తెలియజేశారు.జాతీయ వినియో గదారుల దినోత్సవం సందర్భంగా కాలేజీ,స్కూల్ స్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రశంసా పత్రాలు, మోమోటోలు,క్యాష్ ప్రైజెలను జాయింట్ కలెక్టర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి విలియమ్స్,జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తమ్,బాపట్ల వినియోగదారుల సంఘం కార్యదర్శి పి.సి.సాయి బాబా,వినియోగదారుల సంఘాల ప్రతినిధులు,పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శిగా బీసాబత్తిన శ్రీనివాసరావు






**ఒంగోలు, ప్రకాశంజిల్లా, డిసెంబర్ 24, నవభూమి :** ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ ప్రకాశం జిల్లా నూతన కార్యవర్గ సమావేశంలో ప్రధాన కార్యదర్శిగా బీసాబత్తిన శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈయన ప్రస్తుతం బింగినపల్లి వైసీ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా పనిచేస్తున్నారు. విద్యార్థి దశ నుండి ఆయన ఎంతో చురుకుగా సమస్యల పరిష్కారం కోసం పోరాడేవారు. నాయకత్వ లక్షణాలను గుర్తించి యూనియన్ లో ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో పలువురు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు ఈ అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు కృష్ణయ్యకు, ప్రధాన కార్యదర్శి గిరి ప్రసాద్ కి ధన్యవాదాలు తెలుపారు. ప్రభుత్వము వెంటనే స్పందించి 30% ఐఆర్ ప్రకటించాలని, ఎంతోకాలంగా పెండింగ్ లో ఉన్న సరెండర్ లీవులు, డిఏలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి వాటి పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకునేలా పిఆర్ టీచర్స్ యూనియన్ తరుపున తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా బీసాబత్తిన శ్రీనివాసరావు హామీ ఇచ్చారు.

# ఓటర్ల క్లెయిమ్స్‌పై బూత్ లెవెల్ అధికారులతో సమీక్ష

**బాపట్ల – నవభూమి :** రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ప్రకాశం,బాపట్ల, పల్నాడు,గుంటూరు జిల్లాల ఓటర్ల జాబితా పరిశీలకులు సూర్యకుమారి మంగళవారం బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఓటర్ల క్లెయిమ్స్‌పై బూత్ లెవెల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈకార్యక్రమంలో బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, కె.ఆర్.సి డెప్యూటీవ్ కలెక్టర్ లవన్న,జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఉమా,తహశీల్దార్ షాలీమా తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు



**బాపట్ల –నవభూమి :** బాపట్ల జిల్లాలో ఉన్న క్రైస్తవ సోదర సోదరీమణులు ఆనందోత్సాహాలతో క్రిస్మస్ పండుగని జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ నియోజకవర్గ ప్రజలకు ఒక ప్రకటనలో క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఏసుక్రీస్తు ప్రంపంచ సర్వమత శాంతి స్థాపన కొరకు పుట్టిన మహనీయుడు,గొప్ప శాంతి దూత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.క్రిస్మస్ పండుగ శుభ సందర్భంగా అందరికీ శాంతి, సౌభాగ్యాలు చేకూరాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మరాజు ఆకాంక్షించారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా పటిష్ట పోలీస్ బందోబస్తు

# జిల్లా ఎస్పీ తుషార్ డూడి



**బాపట్ల – నవభుమి :** బాపట్ల జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ తుషార్‌డూడి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.బుధవారం జరగనున్న క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా ప్రార్థన స్థలాల వద్ద,ముఖ్యమైన ప్రదేశాలలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎస్పీ మాట్లాడుతూ మంగళవారం రాత్రి నుండి క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రార్థనలు నిర్వహిస్తారాన్నారు.క్రైస్తవ సోదర సోదరీమణులు ప్రార్థన మందిరాలకు వెళ్లి ప్రార్థనలలో పాల్గొంటారన్నారు.దానికి తగిన విధంగా భద్రతాపరమైన చర్యలు తీసుకున్నామన్నారు. రాత్రి సమయాలలో పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహిస్తున్నామన్నారు.జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రార్థన మందిరాలు, చర్చిలు,ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.జిల్లా ప్రజలు ఆనందోత్సాహాల మధ్య క్రిస్మస్ పండుగను జరుపుకోవడానికి పోలీస్ శాఖ పరంగా తగిన రక్షణ చర్యలు తీసుకున్నామన్నారు.ప్రజల కూడా పోలీస్ అధికారులు సూచించే సూచనలకు అనుగుణంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సంతోషకరమైన వాతావరణంలో క్రిస్మస్ పండుగను ఆనందోత్సాహాల తో జరుపుకోవాలని ఎస్పీ సూచించారు. వాహనాలు నడిపేవారు మద్యం సేవించరాదని,ప్రమాదకరరీతిలో,ఇతరులను భయభ్రాంతులకు గురిచేసే విధంగా వాహనాలు నడపరాదన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

# పెద్దేరు ద్వారా 281 క్యూ సెక్కుల నీరు విడుదల. ఏ ఈ సుధాకర్ రెడ్డి

**మాడుగుల డిసెంబర్ 24 నవభూమి** : మండలం లోని జాలంపల్లి గ్రామం లోని పెద్దేరు జలాశయం ద్వారా 281 క్యూ సెక్కుల నీటిని విడుదల చేసినట్లు జలాశయం ఏ ఈ సుధాకర రెడ్డి తెలిపారు.కురుస్తున్న వర్షాల కారణంగా జలాశయం లో నీటి నిలువ ఎక్కువ అవ్వడం ద్వారా 281 క్యూ సెక్కుల నీటిని విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. జలాశయం నీటి మట్టం 137 మీటర్లు కాగా మంగళవారం ఉదయానికి 136.60 మీటర్లు కి చేరడంతో , జలాశయం లోకి 63 క్యూ సెక్కుల నీరు చేరడం తో ఉదయం 6 గంటలకు మూడో నంబర్ గేట్ ద్వారా నీటిని విడుదల చేసినట్లు ఆయన తెలిపారు.

